పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు





**అనంతపురం పెన్ పవర్ ఆగస్టు 9 :** అనంతపురం నగరంలోని రాంనగర్‌లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి బ్రహ్మకుమారీలు రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



టీటీడీ సౌభాగ్యం ప్రసాదాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, సిఎం నివాసంలో కలిసి అందజేసిన టీటీడీ అధికారులు, అర్చకులు..

# సమాజంలో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళేది విద్య ఒక్కటే

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్





**తిరుపతి, పెన్ పవర్ ఆగస్టు 9 :** సమాజంలో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళేది విద్య ఒక్కటేఅని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక గిరిజన సంక్షేమ భవన్ లో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా గిరిజనలు అంటే ఒక ప్రత్యేక భావన ఉంటుందని, వారందరికీ కూడా ఒక ప్రత్యేకమైన కట్టుబాట్లు, ఆచారాలు, అలవాట్లు ఉంటాయని, ఇక్కడున్నవారందరికీ ఒక ప్రత్యేకత ఉంటుందని మీరు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించిన మీతో పాటు మీ సంప్రదాయాలను, కట్టుబాట్లను ముందుకు తీసుకెళ్ళాలన్నారు. మారుతున్న పరిస్థితుల్లో వేగవంతమైన ప్రపంచంలో అవన్నీ ఈ నాటికి కూడా ఉన్నాయంటే విశేషమన్నారు. నృత్యాలలో కూడా లంబాడా, బంజారా, వివిధ రకాల నృత్యాలు ఉన్నాయని వేషధారణ కొన్ని చోట్ల ఇంకా ఇప్పటికీ ఆచరిస్తున్నారని తెలిపారు. గిరిజనులు తినే ఆహారం చాలా పౌష్టికమైనదని ఈ నాటికి చాలామంది డాక్టర్లు దానిని గుర్తించి ఇప్పుడు సుగర్, బీపీ, ఇతర ఎలాంటి దీర్ఘకాలిక వ్యాధులు వచ్చినా గిరిజనులు సహసిద్ధంగా, ప్రకృతిపరంగా పండేటటువంటి చిరు ధాన్యాలను సూచిస్తారన్నారు. ఈ రోజు చాలామంది నేతలు సమస్యలు నా దృష్టికి తీసుకొచ్చారని ముందుగా ఈ భవనం నుండే మొదలు పెట్టడం జరుగుతుందని మరమ్మత్తులు మరియు నిర్మాణం కొరకు ప్రభుత్వం నుండి ఈ నెలాఖరు లోపు ఇంకో 20 లక్షల రూపాయలు మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. తుడా చైర్మన్ మరియు కార్పొరేషన్ వారితో మాట్లాడి అదనంగా 10 లక్షలు మంజూరు కోరడం జరుగుతుందన్నారు. జిల్లాలో కొన్ని మండలాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇచ్చారని ఇంకా కొన్ని మండలాల్లో ఇవ్వాల్సిఉందని, గతంలో కూడా నాకు అనుభవం ఉందని గతం పాడేరులో 76 వేల ఎకరాలు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు 52 వేల మంది గిరిజన కుటుంబాలకు ఇవ్వడం జరిగిందన్నారు. మూడు నాలుగు నెలల్లో దానికి ప్రత్యేకంగా తీసుకొని చేయడం జరుగుతుందన్నారు. జీ 6 కి సంబంధించి కొన్ని సమస్యలు చెప్పియున్నారని, ఇప్పటికే రుయా హాస్పిటల్ ఔట్ లెట్ పెట్టడం జరిగిందని, ఇంకోటి పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి వారి ఆధ్వర్యంలో షైనింగ్ స్టార్స్ అనే కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందని తెలిపారు.

అందులో భాగంగా మన జిల్లాలో ప్రతి మండలం నుండి అన్ని వర్గాలకు చెందిన వారిని గుర్తించి ఈ అవార్డ్స్‌ని అందజేయడం జరుగుతుందన్నారు. గిరిజన పిల్లలు ఎక్కువగా 10 చదివి ఐటీఐ చేస్తారని, ఇంటర్మీడియట్ దగ్గర ఆపేస్తుంటారని, తక్కువ మంది ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంచుకోబడుతున్నారని, చాలా తక్కువ మంది ప్రభుత్వ సంస్థలకు వెళున్నారని, మన జిల్లాలో ఎన్నో పెద్ద పెద్ద పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. ఎస్టీల కొరకు ఒక ప్రత్యేక జాబ్ మేళాను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామన్నారు. హథీరాం బాబాజీ మఠం భూములు ఆక్రమణకు గురయ్యాయని వాటి పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని తొలగించి ఆక్రమణకు గురి అవ్వకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆదివాసులు ఉన్న ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించి , హౌసింగ్ లో ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఉపముఖ్యమంత్రి కూడా కొండ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు రోడ్లు వేయిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటుందని గో. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రోజు ఈ కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారని, దాదాపు 450 కోట్ల రూపాయలు రోడ్ల నిర్మాణం కొరకు వెచ్చించడం జరిగిందన్నారు. మన జిల్లాలో 1.42లక్షల మంది యానాదులు, 11 వేల మంది సుగాలీలు, 11 వేల మంది ఎరుకుల కులస్తులు, 6 వేల మంది నక్కల కులస్తులు కలిపి సుమారు 1.70 లక్షల మంది ఉన్నారని తెలిపారు. 16 రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, 7 హాస్టళ్లు, గిరిజన పాఠశాలలు కూడా ఉన్నాయని, వీరందరికీ 1150 నుండి1600 రూపాయలు కాస్మెటిక్ ఛార్జ్ రూపాన అందిస్తుందన్నారు. ట్యూషన్ ఫీజ్ రీయింబర్స్మెంట్, ఉపకార వేతనం గిరిజన పిల్లలకు అందిస్తుందన్నారు. చదువుతున్న పిల్లలు ఎంతమంది ఉన్నా వారందరికీ ప్రభుత్వం తల్లికి వందనం అందిస్తుందని తెలిపారు. డీఎస్సీ కోచింగ్ దాదాపు 75 మందికి ఉచిత కోచింగ్ ఇప్పించడం జరుగుతుందన్నారు. గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాలకు ప్రభుత్వం భవన నిర్మాణం కొరకు 3.5 కోట్లు మంజూరు ఇవ్వడం జరిగిందని, చాలామందిలో నైపుణ్యం పెంచాలని చాలామందిని జర్మనీ పంపించే చర్యలు తీసుకుంటున్నామని, నేను జిల్లాకు వచ్చాక చాలా మంది యానాది కులస్తులకు గుర్తింపు కార్డులు లేవని గుర్తించడం జరిగిందని, గడిచిన సంవత్సరంలోనే సుమారు 12800 మందికి ప్రత్యేక డ్రైవ్ చేసి గుర్తింపు కార్డులు అందజేయడం జరిగిందన్నారు. సమాజంలో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళేది విద్య ఒక్కటే. ప్రభుత్వం అమలుచేసి పి4 కార్యక్రమాన్ని అంటే అట్టడుగున్నటువంటి 20 శాతం మందిని బాగా ఉన్నత స్థాయిలో ఉన్న 10 శాతం మంది దత్తత తీసుకొని వారికి నైపుణ్య పరంగా, ఆర్థిక పరంగా, విద్య పరంగా , ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ పథకాలు, వారి అవసరాలను గుర్తించి వారికి సహాయ సహకాలు అందించాలన్నారు. నేను కూడా 5 కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని, వారి అవసరాను తెలుసుకొని వచ్చే ఆరు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే జిల్లాలో 82 వేల కుటుంబాలను గుర్తించి, వారిలో 42 వేల కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. ఒకవైపు సంక్షేమం, ముఖ్యమంత్రి మరో వైపు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అనంతరం ఏపి హస్తకళా కార్పొరేషన్ అభివృద్ధి చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ ఆదివాసులు అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కొండ ప్రాంతంలో ఉన్న ప్రతి ఆదివాసీ కుటుంబానికి గౌ. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి గారు వర్షా కాలం నేపధ్యంలో తన సొంత డబ్బులతో బెడ్ షీట్స్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మీరు తయారు చేస్తున్న వస్తువులను ఒక సరసమైన ధరలను గుర్తించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతులమీదుగా పారితోషకం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజా సోము, గిరిజన సంఘం జనరల్ సెక్రెటరీ శ్రీనివాసులు, గిరిజన సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ కృష్ణ, బంజార సంఘం ప్రెసిడెంట్, తలుపుల మల్లికార్జున, యానాది సంఘం ప్రెసిడెంట్, గిరిజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సుమన్, వసంతమ్మ యానాది మహిళా సెక్రటరీ, రిటైర్డ్ డీఎఫ్ఓ భాస్కర్, టిటిడి ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గిరిజన నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# ఈదులవంక కల్వర్టును యుద్ధప్రాతిపదికన మరమ్మతు చేస్తాం



ధర్మవరం పెన్ పవర్ ఆగస్టు 9 : ముదిగుబ్బ మండలం మల్లేపల్లి రోడ్డులో తెగిపోయిన ఈదులవంక కల్వర్టు మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. గురువారం రాత్రి కురిసిన వర్షాలకు ఈ కల్వర్టు తెగిపోవడంతో.. 15 గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి. ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో పరిటాల శ్రీరామ్ అధికారులతో కలిసి కల్వర్టును పరిశీలించారు. పంచాయతీరాజ్ డీ.ఇ శ్రీరాములు, తహసీల్దార్ నారాయణస్వామి కలిసి కూలిపోయిన కల్వర్టును నిశితంగా పరిశీలించారు. దీని మరమ్మతులకు ఎంత మేర ఖర్చవుతుంది.. ఎంత నిధులు అవసరం..నిధులు వచ్చాక ఎన్ని రోజులకు పనులు పూర్తి చేస్తారు వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదనలు పంపాలని శ్రీరామ్ అధికారులకు సూచించారు. తాను కలెక్టర్ తో ప్రత్యేకంగా మాట్లాడుతామని అన్నారు. ప్రస్తుతం కల్వర్టు దెబ్బతినడం వలన ఈ మార్గంలో ప్రయాణం చేసే 15గ్రామాల ప్రజలు మలకవేముల క్రాస్ మీదుగా వెళ్లాల్సి వస్తోందని శ్రీరామ్ అన్నారు. మండల కేంద్రానికి రావాలంటే మరో పది కిలోమీటర్లు చుట్టేసుకుని రావాల్సి ఉంటోందన్నారు. దినపత్రికల్లో తెలిపినట్టు 19ఏళ్ల క్రితం టీడీపీ ప్రభుత్వం హయాంలో పీ.ఎం.జీ.ఎస్.వై పథకం కింద రూ.621.38 లక్షల నిధులు ఖర్చు చేసి ఈ రోడ్డు నిర్మించారన్నారు. 2020లో కురిసిన తుపానుతో మద్దిలేరు వాగు ఉప్పొంగి నీటి ఉధృతికి పూర్తిగా కొట్టుకుపోయిందన్నారు. అధికారులు తాత్కాలికంగా రాళ్లు, మట్టివేసి మరమ్మతులు చేసినా రెండోసారి అధిక వర్షాలకు మట్టి కొట్టుకుపోయి అంచులు విరిగిపడ్డాయన్నారు. గత ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపకుండా మళ్లీ తాత్కాలికంగా మరమ్మతులు చేసి వదిలేయడం వలన సమస్య వచ్చిందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని.. త్వరలోనే మరమ్మతు పనులు ప్రారంభమవుతాయని శ్రీరామ్ తెలిపారు.





## ఆదివాసీలు ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం

గిరిజన విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలి
జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, పెన్ పవర్ ఆగస్టు, 09 :** రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ఆదివాసీలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి తీర్మానం ప్రకారం ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ రోజున గిరిజనులు అందరూ వారి సంస్కృతిని, వారికి ఉన్న హక్కులపై అవగాహన కల్పించుకోవడంతో పాటు, వారి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. గిరిజన సంక్షేమ శాఖ కు రెండున్నర సంవత్సరాల పాటు డైరెక్టర్ గా పని చేయడం జరిగిందని, పంచాయతీ రాజ్ కమిషనర్గా కూడ ఒకటిన్నర సంవత్సరం పాటు పని చేయడం జరిగిందన్నారు.. తాను పంచాయతీ రాజ్ శాఖకు డైరెక్టర్గా ఉన్న సమయంలో

## కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

– జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి – ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం, పెన్ పవర్ ఆగస్టు 09 :** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాక పోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి .(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు.

ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 11వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ : ఈనెల 11వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ధర్మవరం అక్కా, చెల్లెమ్మలకు సరైన ఉపాధి చూపించాలి



**ధర్మవరం పెన్ పవర్ ఆగస్టు 9 :** ధర్మవరం నియోజకవర్గంలో అక్క చెల్లెమ్మలకు సరైన ఉపాధి చూపించాలని.. దీనికి నాతో పాటు ప్రభుత్వం కూడా కట్టుబడి ఉందని తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పరిటాల శ్రీరామ్ కు తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు, పట్టణానికి చెందిన పలు వర్గాలకు చెందిన మహిళలు రాఖీలు కట్టారు. మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడంతో కార్యాలయంలో సందడి వాతావరణం కనిపించింది. శ్రీరామ్ ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ... తనకన్న చిన్న వయసు ఉన్న వారిని ఆశీర్వదించారు. తనకన్న పెద్ద వయసు ఉన్న వారు శ్రీరామ్ ను ఆశీర్వదించారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అన్న చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ వేళ ఇంత మంది మహిళల ప్రేమను చూడటం ఆనందంగా ఉందన్నారు. వీరికి కొంత మేర తాను రుణపడి ఉన్నారన్నారు. చేనేత వృత్తిలో మహిళలది కీలక పాత్ర ఉందన్నారు. అయితే చాలా మందికి ఇటీవల ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నామని చెప్పారన్నారు. వీరి కోసం గార్మెంట్స్ తరహా పరిశ్రమలు తీసుకు రావడంతో పాటు పలు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. వీటిపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి లోకేష్ తో మాట్లాడామన్నారు. త్వరలోనే ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని శ్రీరామ్ స్పష్టం చేశారు. ధర్మవరం నియోజకవర్గంలో ప్రతి అక్క, చెల్లెళ్లకు రక్షా బంధన్ సందర్భంగా శ్రీరామ్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## కలెక్టర్ సారూ... మీరే మాకు రక్ష... రక్షణ





**తిరుపతి పెన్ పవర్ ఆగస్టు 9 :** ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా తిరుపతి గిరిజన భవన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో

## వెంకటగిరిలో జాబ్ మేళా

**తిరుపతి పెన్ పవర్ ఆగస్టు 9 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆధ్వర్యంలో 12-08-2025 తేదీన అనగా మంగళవారం నాడు ఉదయం 8 గంటల నుంచి వెంకటగిరి లోని విస్వోదయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల(Visvodaya Govt Degree College, Venkatagiri) నందు జాబ్ మేళా నిర్వహించబడును. ఇందులో భాగంగా జిల్లాలోని చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువత కోసం,శ్రీ సిటీ, మేనకూరు సెజ్ , ఈఎంసి క్లస్టర్, తిరుపతి, మరియు చెన్నైలోని 12 బహుళ జాతీయ కంపెనీలలో 500 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఐదవ తరగతి పైన పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ మెగాజాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు క్రింద తెలుపబడిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను మరిన్ని వివరాలకు క్రింద తెలుపబడిన మొబైల్ నెంబర్లను సంప్రదించగలరు అని ఆర్.లోకనాథం , జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ,తిరుపతి జిల్లా ఒక ప్రకటనలో తెలియజేశారు. రిజిస్ట్రేషన్ కోసం చివరి తేదీ 11-08-2025. మరియు స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా కలదు. ఇతర వివరములు కొరకు సంప్రదించండి:7013509543,9491458910 , 9988853335.(కాల్ సెంటర్)

### "చివరి క్షణంలో భగవంతుని పేరు జపించిన వ్యక్తి ముక్తి పొందుతాడని చెబుతారు. ఇది నిజమా?"

– కృష్ణారెడ్డి సమ్మిరెడ్డి పెన్ పవర్





**కడప పెన్ పవర్ ఆగస్టు 9 :** బాబూజీ సమాధానమిచ్చారు.. "అసలేమీ కాదు! మరణ సమయంలో మన మనసులో నిలిచిన ఆలోచనలు తదుపరి జన్మను నిర్ణయిస్తాయి. ఈ మనిషి చివరి భావం 'రామ్' నామ స్మరణ. కాబట్టి అతను తదుపరి జన్మలో దేవాలయ పూజారిగా జన్మిస్తాడు. రోజంతా 'రామ్, రామ్' అనే పనిలోనే కాలక్షేపం చేస్తాడు." చివరి నిమిషంలో కేవలం భగవంతుని పేరు జపించడం వల్ల ఏమీ సాధించలేము. లిముఖ్యమైంది భావన, ఆత్మ యొక్క తీవ్రమైన ఆకాంక్ష. కొంత సేపటికి బాబూజీ మళ్లీ అన్నారు. "చూడూ, చివరి ఆలోచనల ఆధారంగానే తదుపరి జన్మ లభిస్తుంది. లికానీ మన అభ్యాసి (సాధకుడు) మరణ సమయంలో పూర్తిగా ధ్యానంలో మునిగి, ఏ ఆలోచనలు లేకుండా ప్రాణాలు వదిలితే, అతనికి మళ్లీ జన్మ ఉండదు.లి చూశావా? మన అభ్యాసులకు ముక్తి ఎంత సులభం!"

నేను అడిగినాను:

"బాబూజీ, చివరి క్షణంలో ధ్యానం చేయాలని ఎలా ఆలోచించగలం?"

బాబూజీ జవాబిచ్చారు:

"లిముక్తి లేదా ఆత్మసాక్షాత్కారం కోసం తీవ్రమైన వాంఛ కలిగిన అభ్యాసుల కోసం, నేను ఒక సంకల్పం చేస్తాను. వారి చివరి క్షణాల్లో పూర్తి ప్రవాహంతో లిప్రసారణ (Transmission) లభిస్తుంది. దాని ఫలితంగా వారు లిశూన్యత స్థితిలో (state of nothingness) చేరుకుంటారు. ఆ శూన్యతలోనే వారు విలీనం అవుతారు. మన నిజాయితీపరులైన సాధకులకు ముక్తిని సులభతరం చేయడానికి లిలాలాజీ మహారాజ్ ఇలా సదుపాయం చేశారు. బాబూజీ ఇలా చెప్పేటప్పుడు వారి కళ్లలో లిఒక దివ్య కాంతిలి మెరిసింది.

# స్వర్ణరథంపై శ్రీ పద్మావతి అమ్మవారి కటాక్షం









**తిరుపతి పెన్ పవర్ ఆగస్టు 9 :** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శుక్రవారం స్వర్ణరథంపై ఆశీనులై భక్తులను కటాక్షించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తన్మయత్వంతో నాలుగుమాడ వీధుల్లో రథాన్ని లాగారు.

కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. స్వర్ణరథోత్సవంలో ఈవో జె.శ్యామల రావు దంపతులు, జేఈవో వి.వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో హరీంధ్రనాథ్, సూపరింటెండెంట్ శ్రీవాణి, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## మానసిక ఆరోగ్యవంతులైన వ్యక్తులను అక్కున చేర్చుకోవాలి

– కృష్ణారెడ్డి, బాల సురేష్







**కడప పెన్ పవర్ ఆగస్టు 9 :** మనోబంధు ఫౌండేషన్ గత ఫిబ్రవరి నెలలో మానసిక వికలాంగులను అక్కున చేర్చుకుని వారికి మెరుగైన చికిత్సలు, మంచి ఆహారము అందించడం ద్వారా ఆరోగ్య వంతమైన జీవితాన్ని ఇచ్చి కొంతమందిని కుటుంబ సభ్యులకు , కొంతమందిని శరణాలయంకు ఆశ్రయం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బాల సురేష్, శశికళ, ఏపీ అండ్ టీఎస్ కన్వీనర్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొనడం జరిగింది.

## ధర్మవరం అక్కా, చెల్లెమ్మలకు సరైన ఉపాధి చూపించాలి

– దానికి నాతో పాటు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది – రక్షా బంధన్ వేడుకల్లో ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్

– పరిటాల శ్రీరామ్ కు రాఖీ కట్టేందుకు పోటీ పడ్డ మహిళలు – పార్టీ కార్యాలయంలో రక్షా బంధన్ సందడి

**ధర్మవరం, పెన్ పవర్ ఆగస్టు 9 :** ధర్మవరం నియోజకవర్గంలో అక్క చెల్లెమ్మలకు సరైన ఉపాధి చూపించాలని.. దీనికి నాతో పాటు ప్రభుత్వం కూడా కట్టుబడి ఉందని తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పరిటాల శ్రీరామ్ కు తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు, పట్టణానికి చెందిన పలు వర్గాలకు చెందిన మహిళలు రాఖీలు కట్టారు. మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడంతో కార్యాలయంలో సందడి వాతావరణం కనిపించింది. శ్రీరామ్ ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ... తనకన్న చిన్న వయసు ఉన్న వారిని ఆశీర్వదించారు. తనకన్న పెద్ద వయసు ఉన్న వారు శ్రీరామ్‌ను ఆశీర్వదించారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అన్న చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ వేళ ఇంత మంది మహిళల ప్రేమను చూడటం ఆనందంగా ఉందన్నారు. వీరికి కొంత మేర తాను రుణపడి ఉన్నారన్నారు. చేనేత వృత్తిలో మహిళలది కీలక పాత్ర ఉందన్నారు. అయితే చాలా మందికి ఇటీవల ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నామని చెప్పారన్నారు. వీరి కోసం గార్మెంట్స్ తరహా పరిశ్రమలు తీసుకురావడంతో పాటు పలు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు.

వీటిపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి లోకేష్ తో మాట్లాడామన్నారు. త్వరలోనే ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని శ్రీరామ్ స్పష్టం చేశారు. ధర్మవరం నియోజకవర్గంలో ప్రతి అక్క, చెల్లెళ్లకు రక్షా బంధన్ సందర్భంగా శ్రీరామ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రిసైడింగ్ అధికారులకు బ్యాలెట్ బాక్స్‌లపై శిక్షణ





**వైయస్సార్ కడప పెన్ పవర్, ఆగస్టు 9 :** ఈ నెల 12న జరగనున్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల నేపథ్యంలో ప్రిసైడింగ్ అధికారులకు బ్యాలెట్ బాక్స్ వినియోగంపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని జెడ్పి సీఈవోరిటర్నింగ్ అధికారి ఓబులమ్మ అన్నారు. శనివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు ప్రిసైడింగ్ అధికారులకు,ఏపీవో లకు బ్యాలెట్ బాక్స్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,డివిషనల్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ వి.విజయలక్ష్మి, రిసోర్స్ పర్సన్స్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు




**అనంతపురం పెన్ పవర్ ఆగస్టు 9 :** అధిక వడ్డీలపై కఠిన చర్యలు తీసుకోండి.. ఎంతటి వారైనా ఉపేక్షించవద్దుఎమ్మెల్యే. వన్ టౌన్ సీఐ వెంకటేశ్వర్లుకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన.. ఎమ్మెల్యే దగ్గుపాటితో నూతన సీఐ మర్యాదపూర్వక భేటి. వన్ టౌన్ పరిధిలో ఉన్న అంశాల గురించి చర్చ. ఇటీవల కాల్ మనీ కేసుల నమోదుపై ప్రత్యేకంగా ప్రస్తావన. అమాయక ప్రజలను అధిక వడ్డీలతో వేధిస్తే ఉపేక్షించవద్దని ఎమ్మెల్యే సూచన. శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ వద్దన్న ఎమ్మెల్యే. తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.

### చేనేతకు కూటమి ప్రభుత్వం కానుక నేతన్న భరోసా

**ధర్మవరం, పెన్ పవర్ ఆగస్టు 9 :** ప్రస్తుతం మన రాష్ట్ర ప్రభుత్వం చేనేత సంక్షేమం కోసం నేతన్న భరోసా పథకం కింద రూ 25 వేలు ఇస్తామని ప్రకటించడం కూటమి ప్రభుత్వం ప్రగతి కి నిదర్శనం అని ధర్మవరం 15 వార్డు టీడీపీ చేనేత నాయకులు పల్లెం కృష్ణ పేర్కొన్నారు. ఇటీవలె చేనేత దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగిందని నేతన్న కష్టాలు గమనించిన కూటమి ప్రభుత్వం, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నేతన్న భరోసా ప్రకటించడం పట్ల వారు హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా సీనియర్ నేతన్నను సత్కరిచారు.


### ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే




**కావలి: పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 9 :** దగదర్తి మండలం మారేళ్లపాడు గ్రామంలో జరిగిన శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి విగ్రహా ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల టిడిపి అధ్యక్షులు అల్లం హనుమంతరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, విగ్రహ దాత ఖాజా మస్తాన్, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

### అర్బన్ కార్యాలయంలో 6 మందికి 6.47 లక్షలు చెక్కులు అందజేత



**అనంతపురం, పెన్ పవర్ ఆగస్టు 09 :** 14 నెలల కాలంలోనే ఒక్క అనంతపురం అర్బన్ నియోజకవర్గానికే రూ.1.75 కోట్లు సీఎంఆర్ఎఫ్ నిధులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంజూరు చేశారని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శనివారం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం ఆరు మందికి రూ.6.50 లక్షలు చెక్కులు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే దగ్గుపాటికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం నగరంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారని.. అడిగిన వెంటనే సాయం చేస్తున్నారని అన్నారు. గత ఐదేళ్ల కాలంలో ఎక్కడ చూసినా గుంతలు రోడ్లు కనిపించేవని.. కానీ ప్రస్తుతం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు మరమ్మతులు చేశారన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా లక్షకు పైగా ఇళ్ల వద్దకు మేము వెళ్లామని.. ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించామన్నారు. ప్రజల నుంచి కూడా మంచి స్పందన వచ్చిందన్నారు. తొలి సంతకం ద్వారానే ఐదు కీలక హామీలు నెరవేర్చడంతో పాటు 47 వేల కోట్ల రూపాయలు బీసీలకు కేటాయించారన్నారు. పదివేల కోట్ల రూపాయలు తల్లికి వందనం ద్వారా అందించారన్నారు. రైతు సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ కింద ఒక్కో రైతుకు 7వేల రూపాయలు అందించినట్లు వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రానికి 9.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చి.. 8.50లక్షల ఉద్యోగాలు కూడా ఇప్పటికే ఇచ్చారన్నారు. 2027 కి పోలవరం పూర్తి చేస్తామని.. అమరావతిని ప్రపంచంలోనే ఒక ఆదర్శ రాజధానిగా తీర్చిదిద్దుతామన్నారు. మరో నాలుగేళ్లలో రాష్ట్రంలో మరింత అభివృద్ధి సంక్షేమాన్ని చూస్తారన్నారు. అత్యంత వెనుకబడిన



అనంతపురం జిల్లాలో హంద్రీనీవా కాల్వను 1800క్యూసెక్కుల నుంచి 3600 క్యూసెక్కులకు సామర్థ్యాన్ని పెంచారన్నారు. 100 రోజుల్లోనే ఈ పనులు పూర్తి చేసి రికార్డు సృష్టించారన్నారు. అర్బన్ నియోజకవర్గంలో సమస్యకు కూడా ముగింపు పలబోతున్నామని.. అక్టోబర్ రెండు నాటికి అక్కడ చెత్త లేకుండా చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలు ప్రభుత్వ పథకాలను
# పూర్తి స్థాయిలో సద్వినియోగం





**(3వ పేజీ తరువాయి)** తాండాలను పంచాయతీలుగా చేయాలనే అభ్యర్థనలు మొదటిగా అనంతపురం, కర్నూలు జిల్లాల నుండి వచ్చాయన్నారు. సంబంధిత అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు దృష్టికి తీసుకొని వెళ్లి సీఎం గారి ఆదేశాల ప్రకారం ఒకటే రోజు 508 తాండాలను పంచాయతీ లుగా చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా తాండాలలో స్వయం పాలన చేసుకోవడం జరుగుతోందన్నారు. 2018- 19 సంవత్సరంలో 500, 250, 100 కంటే జనాభా తక్కువ ఉన్న తాండా లలో దశల వారీగా దాదాపుగా ప్రతి గ్రామానికి సిసి రోడ్లు వేయించడం జరిగిందన్నారు. ఆ సంవత్సరంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఒకే రోజు 11 అవార్డ్ లను తీసుకోవడం జరిగిందన్నారు.. అప్పటి లాగే ఈ సంవత్సరం కూడా కర్నూలు జిల్లాలో రూ.120 కోట్లతో సిసి రోడ్లు వేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామన్నారు.. ఇందులో ముఖ్యంగా స్వాతంత్ర్యం వచ్చిన అప్పటి నుండి రోడ్లు లేని గ్రామాలను వెరిఫై చేయించడం జరిగిందని, దాదాపుగా 29 గ్రామాలు వచ్చాయని, ఇందులో 14 గ్రామాలకు రోడ్లు వేయించడం జరిగిందన్నారు...మిగిలిన 15 రోడ్లు శాంక్షన్ చేసేందుకు గాను ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు.. 10 వ తరగతిలో జిల్లా అంతట 86 శాతం ఉత్తీర్ణత సాధిస్తే గిరిజన సంక్షేమ శాఖ కి సంబంధించిన పాఠశాలల్లో 94 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. గిరిజన విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు...చదువు మాత్రమే జీవితంలో మనం ఏ స్థానంలో ఉండాలి అనేది నిర్ణయిస్తుందని కలెక్టర్ తెలిపారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలను రూ. 8 కోట్ల రూపాయలతో మరమ్మతులు చేయించడం జరిగిందన్నారు. అదే విధంగా వంట సామాగ్రి, ఇతర వస్తువులను కూడా కొత్తవి తెప్పించడం జరిగిందన్నారు. అట్రాసిటీ యాక్ట్ కింద ఏ జిల్లాకి లేని విధంగా మన జిల్లాకు 4 కోట్ల రూపాయల పరిహారం మంజూరు చేయించడంతో పాటు బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు కూడా ఇచ్చామన్నారు... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతరం గిరిజన సంక్షేమ నాయకులు తీసుకొని వచ్చిన సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ... 500 ఎస్టి జనాభా గల తండాలను గ్రామ పంచాయతీలుగా డిక్లేర్ చేయడం జరిగిందని, దానితో పంచాయతీ నిధులు, స్వయం పరిపాలన అందుబాటులోకి వచ్చిందని తెలియజేశారు. ఫ్లోరైడ్ సమస్యలు ఉన్న గ్రామాలలో ఆర్ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి సమస్యను తీరుస్తామని తెలియజేశారన్నారు. విద్యార్థులు ప్రస్తుతం మంచి స్థానంలో ఉన్న ఉద్యోగస్తులను, నాయకులను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పల్లె క్రాంతి పథకంలో ఎస్టిలకు 100% సబ్సిడీతో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నందున, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.. తొలుత భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారు, గిరిజన పెద్దల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం గిరిజన సంక్షేమ పాఠశాలల్లోని 10వ తరగతిలో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు కలెక్టర్, పత్తికొండ శాసనసభ్యులు పురస్కారాలు అందజేశారు. అదే విధంగా జిల్లాలో గిరిజన అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న గిరిజన సంఘాల నాయకులకు కలెక్టర్, పత్తికొండ శాసనసభ్యులు శాలువతో సన్మానించారు. అంతకు ముందు లంబాడాహక్కుల పోరాట సమితి కైలాస నాయక్, ఎరుకల పోరాట సమితి స్టూడెంట్స్ అధ్యక్షుడు చంద్రప్ప, నాయకులు యోగేష్ నాయక్, రామచంద్రనాయక్, ట్రైబల్ వెల్ఫేర్ ఫెడరేషన్ నాయకుడు సూర్య, డివిఎంసి మెంబర్ మాలతి లు ప్రసంగించి, వారి సమస్యలను కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి కొండయ్య, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, జిల్లా స్థాయి అధికారులు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, గిరిజన సంఘాల నేతలు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ పౌర్ణమి సందర్భంగా
## గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 9 :** శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమికి ఎంతో విశిష్టత ఉంది ఈ పౌర్ణమి సందర్భంగా బీపీ అగ్రహారంలోని పెద్ద గంగమ్మ ఆలయంలో అమ్మవారికి అభిషేకాలు అర్చన అలంకరణతో పాటు విశేష పూజలు నిర్వహించారు అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గోపూజ పూజ విశిష్టత తెలియజేశారు అనంతరం ఆలయంలో గోవింద నామాలను పటిస్తూ ఆలయ పరిసరాలలో భక్తి భావాన్ని పెంపొందించారు అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామివారి రక్షణ కంకాణలు శ్రీ పద్మావతి అమ్మవారి సన్నిధానంలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా పూజలు నిర్వహించిన మాంగల్య పసుపు దారాలు పంచముఖ రుద్రాక్షలు భక్తులకు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో కందస్వామి శెట్టి శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి ఆరణి మురళీకృష్ణ రెడ్డి జై బాలకృష్ణ ఆనంద రెడ్డి తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శ్రావణ ఉపకర్మ





**తిరుమల పెన్ పవర్ ఆగస్టు 9 :** తిరుమల శ్రీవారి ఆలయంలో శనివారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా శ్రావణ ఉపకర్మ- నూతన యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు శ్రీ కృష్ణస్వామివారిని శ్రీ భూవరహస్వామివారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చి స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనంలతో అర్చకులు అభిషేకించారు. అనంతరం స్వామివారికి నూతన యజ్ఞోపవీతాన్ని సమర్పించి, ఆస్థానం నిర్వహించారు. అటు తరువాత శ్రీకృష్ణస్వామివారు ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తిరిగి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పారుపత్తేదార్ హిమంతగిరి, అర్చకులు, ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అనంతపురంలో మనోబంధు ఫౌండేషన్ స్పెషల్ డ్రైవ్ : డాక్టర్ సురేష్ బాబు











**అనంతపురం పెన్ పవర్ ఆగస్టు 9 :** అనంతపురం నగరంలో మానసిక అనారోగ్య వ్యక్తులకు దాదాపు పది మందిని గుర్తించడం జరిగినదని మనోబంధు ఫౌండేషన్ రాయలసీమ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మనోబంధు ఫౌండేషన్ కుటుంబ సభ్యులు నాగేంద్రప్రసాద్, శశికళ, తిరుపాల్, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, ఆశ్రమ ఫౌండేషన్ చైర్మన్ కృష్ణారెడ్డి, మనోబంధు సూపర్వైజర్ బాల సురేష్ బాబు, ఏపీ అండ్ తెలంగాణ మనోబంధు ఫౌండేషన్ కన్వీనర్ కృష్ణారెడ్డి ఈ డ్రైవ్ లో పాల్గొన్నట్టు డాక్టర్ సురేష్ గారు తెలియజేశారు.

10,11 తేదీ తాడిపత్రి , గుత్తి, కడప మొదలైన ప్రాంతాలలో ఉంటుందని డాక్టర్ సురేష్ తెలియజేశారు.

# జీవితంలోని అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో, మన ఆలోచనలు ప్రతికూలంగా ఉంటాయా లేక ఉన్నత లక్ష్యం వైపు దృష్టి సారించి ఉంటాయా ?

## - పెన్ పవర్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి

**కడప పెన్ పవర్ ఆగస్టు 9 :** ప్రతీ ఒక్కరూ బాధల్లో, దుఃఖంలో నిరుత్సాహానికి గురవుతారు, కానీ కొందరు వ్యక్తులు తమ జీవితంలోని అత్యంత బాధాకరమైన క్షణాలలో తమను తాము మెరుగుపరుచుకుంటూ, జీవితం యొక్క ఉన్నత లక్ష్యం వైపుకు సాగుతారు. అలాంటి ఒక వ్యక్తి యధార్థ కథను ఈ రోజు మేము మీతో పంచుకోవాలనుకుంటున్నాం.



ఆమె పేరు సుభాషిణి మిస్త్రీ, 65 ఏళ్ల మహిళ.

సుభాషిణి పశ్చిమ బెంగాల్ లోని ఒక పేద రైతు కుటుంబంలో జన్మించింది. ఆమెకు కేవలం 12 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు వివాహం జరిగింది, 20 సంవత్సరాల వయస్సుకి, ఆమె నలుగురు పిల్లల తల్లి. డబ్బు లేకపోవడం వల్ల భర్తను శాశ్వతంగా కోల్పోవడంతో సుభాషిణి మిస్త్రీ జీవితం యొక్క అసలు కథ మొదలయింది. సుభాషిణి భర్త కూరగాయలు అమ్మి, ఇంటి ఖర్చులు చూసుకునేవాడు. సంపాదన చాలా తక్కువగా ఉండడంతో ఇల్లు గడవడం చాలా కష్టంగా ఉండేది. ఒకరోజు హఠాత్తుగా సుభాషిణి భర్త అనారోగ్యం పాలయ్యాడు. వ్యాధి నయం చేయలేనంత తీవ్రంగా లేనప్పటికీ, గ్రామంలో ఆసుపత్రి లేకపోవడంతో, సుభాషిణి పట్టుదలతో తన భర్తను చికిత్స నిమిత్తం గ్రామానికి దూరంగా ఉన్న టోలీగంజ్ జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లింది. ఆ సమయంలో సుభాషిణి దగ్గర మందులకు కూడా డబ్బులు లేవు, ఎవరిని సహాయం అడిగినా ఆమెకు నిరాశే మిగిలింది. సరైన సమయంలో మందులు అందకపోవడంతో భర్త మృతి చెందాడు. కేవలం డబ్బు కొరత కారణంగా తన భర్తను పోగొట్టుకున్న బాధ, ఈ చిన్న వయసులో సుభాషిణి హృదయాన్ని తీవ్రంగా గాయపరిచింది. ఒంటరిగా నలుగురు పిల్లలను పెంచడం ఎంత కష్టమైనా సుభాషిణి పట్టు వదలలేదు, కృంగిపోలేదు. బదులుగా, దేని నుండైతే బయటపడటానికి ఆమెకు జీవితకాలం పట్టిందో, మరెవరూ అలాంటి పరిస్థితికి గురికాకుండా ఏదైనా చేయాలని నిశ్చయించుకుంది. ఆమెకు జరిగినది మరెవరికీ జరగకూడదని, ఈ క్లిష్ట పరిస్థితిలో, ఆమె తన జీవితానికి ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని ఇచ్చింది. ఆ లక్ష్యం ఏమిటంటే, ఆమె పిల్లలలో కనీసం ఒకరినైనా డాక్టర్ ని చేయడం, పేదలకు ఉచిత వైద్యం అందించే ఆసుపత్రిని నిర్మించడం. తరువాతి 20 సంవత్సరాలు ఆమె చాలా కష్టాలు పడింది. ఆ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పుడు కూడా, ఆమె దృష్టి తన లక్ష్యంపై మాత్రమే ఉంది. తన లక్ష్యం నెరవేర్చుకునేందుకు రాత్రింబవళ్లు కష్టపడింది. ఇంటి పని, కూలీపనులు, కూరగాయలు అమ్ముతూ ఇలా అన్ని పనులూ చేసింది. కాలక్రమేణా కొంచెం కొంచెంగా రూ.20,000 ఆదా చేసింది. కొంతమంది సామాజిక కార్యకర్తల సహాయం కూడా తీసుకుని తన పిల్లల్లో ఒకరిని బాగా చదివించి, డాక్టర్ ను చేసింది. ఆదా చేసిన మొత్తంతో, ఆమె తన భర్త స్వగ్రామంలో ఒక ఎకరం భూమిని కొనుగోలు చేసింది. గ్రామంలోని ఒక్కో కుటుంబం ఆస్పత్రికి ఒక షెడ్డు నిర్మించేందుకు సుమారు రూ.900 వెచ్చించారు. ప్రారంభంలో ఇది చాలా చిన్న ఆసుపత్రి అయినప్పటికీ, రోగులు అక్కడ చికిత్స తీసుకోవడం ప్రారంభమయింది. రోగులకు చికిత్స చేయడానికి రోజులో కనీసం కొన్ని గంటలు లేదా నెలకు ఒకసారి వచ్చే వైద్యుల కోసం ఆమె వెతకడం ప్రారంభించింది. కానీ ఇది ఆమెకు అంత సులభం అవలేదు. అంతేకాకుండా పైకప్పు సరిగా చదును చేయని కారణంగా వర్షాకాలంలో ఆసుపత్రి నీటమునిగేది. ఆమె వద్ద పక్కా పైకప్పు నిర్మించడానికి సరిపడా డబ్బు లేదు. అందువల్ల సుభాషిణి, ఆమె కుమారుడు అజోయ్ ప్రభుత్వం నుండి సహాయం కోరాలని నిర్ణయించుకున్నారు, తద్వారా ఆసుపత్రికి శాశ్వత నిర్మాణం నిర్మించబడుతుందని ఆశించారు. ఇందుకోసం తమ ప్రాంత ఎంపీని కలిశారు. అనంతరం స్థానిక ప్రజలు, ఎమ్మెల్యే కూడా వారికి సహకరించారు. అందరి కృషితో వెయ్యి చదరపు అడుగుల ఆసుపత్రి సిద్ధమైంది, దీనిని పశ్చిమ బెంగాల్ గవర్నర్ ప్రారంభించారు. ఆ ఆసుపత్రికి "హ్యూమానిటీ ( మానవత్వ ) హాస్పిటల్" అని పేరు పెట్టారు. ఆ ఆసుపత్రి ఇప్పుడు మూడు ఎకరాల స్థలంలో విస్తరించి ఉండడమే కాక అద్భుతమైన వైద్యులు, ఆధునిక వైద్య పరికరాలను కలిగి ఉంది. పేదలకు పెద్ద సర్జరీలు రూ.5000లోపు, చిన్నచిన్న జబ్బులకు రూ. 10 లోపే అక్కడ చికిత్స చేస్తారు. అక్కడ డాక్టర్ గా ఉన్న ఆమె కుమారుడు ఆసుపత్రి నిర్వహణను చూస్తున్నారు. ఆమె కుమార్తెలలో ఒకరు అదే ఆసుపత్రిలో నర్సుగా పని చేస్తున్నారు. అప్పుడు సుభాషిణి మిస్త్రీ చేసిన ఈ అద్భుతమైన ప్రయత్నం ప్రజలకు తెలిసింది. 2018లో, భారత ప్రభుత్వం ఆమె చేసిన సామాజిక సేవకు భారతదేశపు నాల్గవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీతో సత్కరించింది. 2017లో ఉమెన్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా అవార్డులు పొందిన 12 మందిలో ఆమె ఒకరు. అయితే, మానవత్వానికి, మక్కువకు నిదర్శనం అయిన సుభాషిణి.. ఆస్పత్రి ప్రారంభంతోనే తనకు నిజమైన అవార్డు వచ్చిందని అంటూంటారు. మన జీవితంలోని కష్టాలను మనం అంగీకరించకపోతే, మనం వాటిలో చిక్కుకుపోతాం, వాటి వల్ల కలిగే బాధలలో అవస్థలుపడుతూనే ఉంటాం. అలాగే, మన జీవితంలో ఈ సమస్యలను మనం అంగీకరించలేకపోతే, ఆ కష్టాల నుండి మనం ఏమీ నేర్చుకోలేం. మనం మన సమస్యలను అంగీకరించినప్పుడు, వాటిపై పని చేయడం ప్రారంభిస్తాం, దాని ఫలితంగా మనం ఆ సమస్యలకు పరిష్కారాలను కనుగొనడం ప్రారంభిస్తాం.

**దాజీజి**
**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**
**అనువాదబృందం ఆంధ్రప్రదేశ్**





తిరుమల ఆస్థాన మండపంలో శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధిని సభ

# పూర్ణాహుతితో ముగిసిన తొండమాన్‌పురం శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలు

**తిరుపతి పెన్ పవర్ ఆగస్టు 9 :** తొండమాన్‌పురం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం ఉదయం పూర్ణాహుతితో పవిత్ర ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, సహస్రనామార్చన, పవిత్ర విసర్జన, మహా పూర్ణాహుతి నిర్వహించారు. ఉదయం 10.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లను స్నపన తిరుమంజనం ఘనంగా జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనములతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 6 గంటలకు స్వామి, అమ్మవార్లు తిరుచ్చిపై గ్రామోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుదీర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## 16న శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఆడికృత్తిక

**తిరుమల పెన్ పవర్ ఆగస్టు 9 :** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఆగస్టు 16వ తేదీన ఆడికృత్తిక పర్వదినం జరగనుంది. ఈ సందర్భంగా ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఉత్సవర్లకు తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు.

## మన ఊరు సేవా సమితి శీలం శ్రీనివాసులకు రాఖీ
### సోదర భావాన్ని పంచుకున్న అంజలి దేవి



**కమలాపురం పెన్ పవర్ ఆగస్టు 8 :** ఆంధ్రప్రదేశ్ రక్షాబంధన్ సందర్భంగా వైఎస్ఆర్ కడప జిల్లా కమలాపురం పట్టణానికి చెందిన మన ఊరు సేవా సమితి వ్యవస్థా పకుడు శీలం శ్రీనివాసులకు థర్డ్ జెండర్ అంజలి దేవి, రాఖీ కట్టి తనసోదరభావాన్ని వ్యక్తం చేసింది. మన ఊరు సేవా సమితి వ్యవస్థాప కుడు శీలం శ్రీనివాసులు చేస్తున్న ప్రజా సేవలను ఎప్పటికీ మరువ లేమని గత సంవత్సరాల క్రితం లాక్ డౌన్ సమయంలో మాకందరికీ తోడుగా నీడగా నిలబడి నిత్యవసర సరుకులు కూడా సాయం చేశాడని కష్టాల్లో ఉన్న వారిని చూసి ఆయన ఓర్చు కోలేదని తన కున్నంత లో సాయం చేసి తమ సేవను ప్రజలకు అంకితం చేసిన టువంటి గొప్ప వ్యక్తిని నేడు రాఖీ కట్టడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆయనను దేవుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని దీవించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతి ఒక్కరు తమ పిల్లలను బడికి పంపించాలి
### - జిల్లా రెవెన్యూ అధికారి మలోల



**అనంతపురం, పెన్ పవర్ ఆగస్టు 09 :** స్వదేశీయులకు సంబంధించి భారతీయులలో ఇంకా కలుషితం లేని వారు ఉన్నారంటే వారే గిరిజనలుని జిల్లా రెవిన్యూ అధికారి మలోల పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం అనంతపురం పట్టణంలోని గిరిజన భవనం నందు ఆర్ డి ఓ.కేశవనాయుడు, జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి శ్రీనివాసరావు,ఆర్ యం ఓ.డాక్టర్ శ్రీమతి హేమలత, తహశీల్దార్ హరి కుమార్, ట్రైకా డైరెక్టర్ రమేష్ నాయక్, డి వి యం సి సభ్యులు చిరంజీవి, మోహన్,సాకే గోవింద్, జిల్లాలోని గిరిజన సంఘాల నాయకులు కేశవ నాయక్,వీరంజనేయులు, రాజు నాయక్ లతో కలసి నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి మలోల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఆర్ మాట్లాడుతూ స్వదేశీయులకు సంబంధించి ఎటువంటి కలుషితం లేని వారు ఇంకా భారతీయులు ఉన్నారంటే వారే గిరిజనలుని తెలిపారు. ప్రపంచంలో ఉన్న ఆదివాసులు (గిరిజనులు) సమాజంలో ఆర్థిక అభివృద్ధికి నోచుకోక వారి హక్కులకు, సాంస్కృతి సాంప్రదాయాలకు భంగం కలుగుతుందని మరియు వీరిని సమాజానికి దూరంగా నెట్టివేయబడుచున్నారని తమ సర్వేల ద్వారా గ్రహించిన ఐక్యరాజ్యసమితి లోని మానవ హక్కుల మరియు రక్షణ సబ్ కమిషన్ 1982వ సంవత్సరంలో ఒక ప్రతిపాదన చేయడం జరిగింది. మానవ హక్కుల మరియు రక్షణ సబ్ కమిషన్ నివేదిక ఆధారంగా 1994 డిసెంబర్ 23న, ఈ విషయంపై తిరిగి సమావేశం నిర్వహించి, ఆ సమావేశంలో ఆదివాసి హక్కుల పరిరక్షణ కొరకు అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవము ను ప్రతి సంవత్సరం ఆగస్టు 9న నిర్వహించాలని తీర్మానించి ఆమోదముద్ర వేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని దేశాలలోని ఆదివాసుల మానవ హక్కుల పరిరక్షణ, పర్యావరణ, అభివృద్ధి, విద్య మరియు వైద్య రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి సహకారం అందించడమే "అంతర్జాతీయ ఆదివాసి" యొక్క ప్రధాన ఉద్దేశంని ఆటు వంటి నిజమైన భారతీయులను ఈరోజు గౌరవించడం కోసం ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.స్వాతంత్ర్య సమరంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తొలి వీరులు గిరిజనులన్నారని తెలిపారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత భారత రాజ్యాంగం లో గిరిజనులకు పొందు పరిచిన హక్కులు చట్టాలకు అనుగుణంగా గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని తెలిపారు. గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించి హక్కుల కు భంగం కలిగిన వారికి ఆన్యాయం జరిగిన గిరిజనులకు న్యాయం చేయడానికి ఎస్ టి కమిషన్, మానవ హక్కుల కమిటీ, జిల్లాలో అయితే ఎస్ సి ఎస్ టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తుందని వాటిని అట్టడుగు స్థాయిలో ఉన్న గిరిజనుల వద్దకు తీసుకువెళ్లి వాటిని ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి గిరిజనులు అన్ని విధాలుగా చైతన్య పరచడానికి అధికారులు కృషి చేస్తున్నారని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఉపయోగించుకోవడానికి గిరిజనులు ముందుకు రావాలని వారికి సూచించారు. ఎవ్వరో వస్తారు ఎదో చేస్తారని చూడకుండా ఒక సంకల్పంతో గిరిజనులు ఎదగాలని గిరిజనులకు చూచించారు. ముఖ్యంగా గిరిజన ప్రజలు ప్రతి ఒక్కరు తమ పిల్లలను చదివించుకోవలన్నారు.మనిషి జీవితం లో ఉన్నత స్థాయికి వెళ్ళడానికి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సమాజంలో గౌరవ పొందడానికి చదువు ఒక్కటే మార్గమని ప్రతి ఒక్కరు కూడా తమ పిల్లలను బడులకు పంపించి చదివించుకోవాలన్నారు.